నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 117 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం 21, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

ఈనెలాఖరుకు 1000 జనరల్ బోగీలు

◆ రైల్వే బోర్డు వెల్లడి

ఢిల్లీ,నవంబర్ 20, (నమస్తే ఉదయం): దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది ప్రజలకు సేవలందిస్తోన్న రైళ్లకు కొత్త బోగీలు ఏర్పాటుపై రైల్వేశాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా 370 రైళ్లకు 1000 కొత్త జనరల్ బోగీలను ఏర్పాటు చేస్తోంది. ఈప్రక్రియ ఈ నెలాఖరికి పూర్తవుతుందని రైల్వేబోర్డు వెల్లడించింది. ఈ బోగీల ద్వారా రోజూ లక్షమంది ప్రయాణించ వచ్చని పేర్కొంది. ఇప్పటికే 583 జనరల్ కోచ్లను అమర్చగా మిగతా రైళ్లకు ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.

కేసీఆర్... అసెంబ్లీకి
రా సామి.. ఒక్కసారి రా!

- నీ కొడుకు.. నీ అల్లుడు భాషను మీరు సమర్థిస్తారా కేసీఆర్?
- రంగనాయక సాగర్ కోసం సేకరించిన భూముల్లో హరీశ్ రావు ఫామ్ హౌస్ కట్టుకున్నారు
- బావ కళ్లల్లో ఆనందం చూడటానికి బామ్మర్ది డ్రగ్స్ తీసుకున్నా పట్టుకోవద్దట
- అన్ని లెక్కలు తీస్తాం.. అన్నీ బయటకు తీస్తాం
- అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందే
- ఆనాడు వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌ది
- చుక్క కాళేశ్వరం నీళ్లు లేకుండా 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది
- వేములవాడ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వేములవాడ, నవంబర్ 20, (నమస్తే ఉదయం): ఆనాడు పాదయాత్రలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని మాట ఇచ్చా. ఇందిరమ్మ రాజ్యంలో వేములవాడను అభివృద్ధి చేసుకుంటున్నాం. మిడ్ మానేరు ముంపు బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని ఆనాడే మాట ఇచ్చాం. కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేస్తామని పాదయాత్రలో చెప్పాం. కాంగ్రెస్ హయాంలో మొదలు పెట్టిన ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పూర్తవుతాయని ఆనాడే చెప్పా. ఈ ప్రాంతంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటున్నాం. నవంబర్ 30లోగా జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజె క్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష చేస్తారు. దేశానికి దశ-దిశ సూచించిన నేత పీవీ పుట్టిన గడ్డ కరీంనగర్.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని ఈ కరీంనగర్ గడ్డపై నుంచే సోనియమ్మ మాట ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎంత త్యాగానికైనా సిద్ధమవు తుందని సోనియమ్మ నిరూపించారు.

కరీంనగర్ నగర్‌లో బీజేపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది? కరీంనగర్ అభివృద్ధి కోసం మిగతా.. 2లో

మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది
విద్యార్థులకు అస్వస్థత

- 9 మంది విద్యార్థులను మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలింపు
- 8 మంది విద్యార్థుల పరిస్థితి విషమం
- పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తుండగా వాంతులు
- పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత లేని భోజనాలు

మాగనూరు,నవంబర్ 20, (నమస్తే ఉదయం): నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తుండగా ఒక్కసారిగా వాంతులు చేసుకున్నారు. ఇది గమనించిన పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు వెంటనే విద్యార్థులను స్థానిక ఆస్పత్రికి తరలిం చారు. అక్కడ సరైన వైద్య మిగతా.. 2లో

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం
అమలును సీరియస్‌గా తీసుకోండి

- రీసెర్చ్ యూనిట్ ద్వారా అమలుపై అధ్యయనం చేయండి
- ఇందిరమ్మ రాజ్యం సబ్ ప్లాన్ చట్టం అమలుపై స్పష్టంగా ఉంది
- ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్, నవంబర్ 20, (నమస్తే ఉదయం): ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్‌గా తీసుకొని అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధులపై 32 శాఖల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా కేటాయించిన నిధులు, చేసిన

ఖర్చు, గత ఎడాది ఖర్చు చేయకుండా మిగిలిపోయిన నిధులు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం అన్ని శాఖల్లో ఒక విధానాన్ని ఏర్పాటు చేసుకోవాలని... అమలుకు సపోర్ట్ యూనిట్ ఇప్పటికే ఉంటే ఇబ్బంది మిగతా.. 2లో

శివరాంపల్లిలో అగ్ని ప్రమాదానికి గురైన క్లాత్ స్టోర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, అగ్ని ప్రమాదంలో కాలిపోతున్న బట్టల దుకాణం

శివరాంపల్లిలో షార్ట్ సర్క్యూట్‌తో
వస్త్ర దుకాణం దగ్ధం..

ఎగిసిపడిన అగ్నికీలలు - భారీగా ఆస్తి నష్టం..

రాజేంద్రనగర్,నవంబర్ 20(నమస్తే ఉదయం): విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో వస్త్ర దుకాణం దగ్ధమైంది.ఈ సంఘ టన బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి మార్కెట్ రోడ్డులో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది.

అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివరాంపల్లిలో చోటు చేసుకుంది. రూ.20 లక్షల వరకు సరుకులు మొత్తం కాలిబూడిద య్యాయి. పోలిసులు, స్థానికుల కథనం ప్రకారం.. శివరాంపల్లికి రవికి చెందిన శ్రీ లక్ష్మి క్లాత్ అండ్ బ్యాంగిల్స్ షాపు ఉంది. బుధవారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా షాపులో అగ్నిప్రమాదం జరిగి షాపు మొత్తం దగ్ధమైంది.వెంటనే స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేశారు.అప్పటికే షాప్‌లో ఉన్న బట్టలు మొత్తం పూర్తిగా కాలిపోవడంతో జరగాల్సిన నష్టమంతా మిగతా.. 2లో

రేవంత్ రెడ్డిది తుగ్లక్ పాలన

- రేవంత్ మళ్లీ పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయం
- దమ్ముంటే రాజీనామా చేసి సొంత నియోజకవర్గంలో పోటీ చేయాలి
- రేవంత్ రెడ్డి పచ్చి అవకాశవాద రాజకీయ నేత
- రేవంత్ రెడ్డి ఏ మొహంతో విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలి
- ఖబడ్దార్ రేవంత్ ... మోదీని, మా నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదు
- సోనియా గాంధీని బలిదేవత అన్న వ్యక్తి కూడా ఈ రేవంత్ రెడ్డే
- బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్,నవంబర్ 20 (నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో ఈసారి గెలిచే పరిస్థితి లేదు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే రాజీనామా చేసి సొంత నియోజకవర్గంలో పోటీ చేయాలి. ఆయన మళ్లీ పోటీ చేస్తే ఓడిపోవడం ఖాయం ' అని బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు. హామీలు నెరవేర్చని రేవంత్ రెడ్డి ఏ మొహంతో విజయోత్సవాలు నిర్వహిస్తున్నారో చెప్పాలన్నారు. ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదు కాబట్టి బీజేపీపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ హామీని కూడా ప్రభుత్వం నెరవేర్చలేదని, లగచర్లలో భూసేకరణ పేరుతో గిరిజనులను వేధిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్నవి ప్రజా విజయోత్సవాలు కాదని... వంచనోత్సవాలు అని ఎద్దేవా చేశారు. ఒక అసమర్థుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా దెబ్బతింటుందో ఇందుకు రేవంత్ రెడ్డి ఉదాహరణ అన్నారు. హామీలపై ఎక్కడ సభ పెట్టినా చర్చకు సిద్ధమని సవాల్ చేశారు.

ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్లను ప్రస్తావించే నైతిక అర్హత కూడా ముఖ్యమంత్రికి లేదన్నారు. కిషన్ రెడ్డి మోదీ బానిస అని తీవ్ర విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి, అదే సభలో సోనియా కాళ్లు కడిగి నెత్తిమీద పోసుకుంటానని వ్యాఖ్యానించడం గమనార్హమన్నారు. గతంలో సోనియా గాంధీని బలిదేవత అన్న వ్యక్తి కూడా ఈ రేవంత్ రెడ్డే అని గుర్తు చేశారు.

తన పదవిని కాపాడుకోవడానికి రేవంత్ ఏ స్థాయికి దిగజారారో తెలిసి పోతోందన్నారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లోకి వెళ్లి తెలుసుకోవాలని సూచించారు. పోలీసుల భద్రత మధ్య విజయోత్సవాలు జరుపుకుంటే విజయం అవుతుందా? అన్నారు. 'ఆరు గ్యారెంటీలలో ఒక్క హామీనైనా నెరవేర్చారా? అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించని రేవంత్ రెడ్డి అసమర్థ సీఎం కాదా? మోసపూరిత హామీలతో ప్రజలను మోసగిం చామని చెప్పి ఈ విజయోత్సవాలు జరుపుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

'ఖబడ్దార్ రేవంత్ రెడ్డి... మోదీని, మా నాయకులను విమర్శిస్తే ఊరుకునేది లేదు. ప్రధాని మోదీ ఏ రోజు కూడా తెలంగాణకు వ్యతిరేకంగా మాట్లాడలేదు. అప్పటి యూపీఏ ప్రభుత్వం మిగతా.. 2లో

గురుకులాలా?
నరక కూపాలా?

- రేవంత్ రెడ్డి .. ఇందుకేనా మీ విజయోత్సవాలు?
- ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్ల మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం

హైదరాబాద్,నవంబర్ 20, (నమస్తే ఉదయం): గురుకులాలా లేక నరక కూపాలా? ప్రభుత్వ పాఠశాలలా లేక ప్రాణాలు తీసే విషవలయాలా? వాంకిడి గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో అనారోగ్యం పాలై ఓ విద్యార్థిని 20 రోజులుగా నిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్ పై కొట్టుమిట్టాడుతున్నది. ఈరోజు నల్లగొండ జిల్లాలో పాముకాటుకు గురైన విద్యార్థి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇప్పుడు నారాయణ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 50 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలయ్యారు.

రాష్ట్రంలోని గురుకులల్లో, ప్రభుత్వ పాఠశాలలో అసలు ఏం జరుగుతుంది? పాఠాలు నేర్చుకోవడం కాదు ప్రాణాలతో బయట పడితే చాలు అనే పరిస్థితిని తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. రేవంత్ రెడ్డి .. ఇందుకేనా మీరు విజయోత్సవాలు జరుపుతున్నది.? మీ నిర్లక్ష్య పూరిత వైఖరికి ఇంకెంతమంది విద్యార్థులు బలి కావాలి? ఆస్పత్రి పాలైన విద్యార్థులను హైదరాబాదుకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

వ్యవసాయాభివృద్ధికి చేయూత

- మంత్రి పొంగులేటి వెల్లడి

ఖమ్మం,నవంబర్ 20, (నమస్తే ఉదయం): వ్యవసాయం బాగుంటేనే అన్ని బాగుంటాయని, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఇంకా బాగుంటుందని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ మొదలు ఉచిత కరెంట్ ధాన్యం సేకరణ వంటి విషయాల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ధాన్యం సేకరణ, సంచులు, సకాలంలో చెల్లింపులకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని, అప్పటివరకూ మిగతా.. 2లో

వ్యవసాయాభివృద్ధికి చేయూత

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలు ఉంటాయని స్పష్టం చేశారు.

తెలంగాణలో పంటలు అద్భుతంగా పండుతున్నాయని అన్నారు. ఎక్కడిక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇప్పటికే గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, అవసరమైతే సంచులను తెప్పిస్తున్నా మని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రాజీలేదని గుర్తుచేశారు. అన్నదాతల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కార్‌కు రైతులందరూ అండగా ఉండాలని కోరారు. ఇకపోతే మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉందన్నారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. వారి సంక్షేమం కోసం రొయ్య పిల్లలు, చేప పిల్లల పంపిణీ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేసిన విత్తనాలతో మత్స్యకారులు లబ్ది పొందుతున్నారని అన్నారు. ఈ రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచుకొని వాటి వేట ఆధారంగా ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఇదిలావుంటే ఉమ్మడి జిల్లాలో ఈసారి విస్తారంగా పత్తి సాగైంది. ఇప్పుడిప్పుడే పంట చేతికి వస్తున్నది. నాలుగేళ్ల నుంచి రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచుతూ వస్తున్నారు. గిట్టుబాటు ధరలు ఏటా పెరుగుతుండడంతో రైతులు ఈ పంటపై ఆసక్తి కనబరస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవడం, భూగర్భ జలాలు పుష్కలంగా ఉండడంతో సాగుకు ఢోకా లేకుండాపోయింది. పత్తి సాగుకు తక్కువ పెట్టుబడులు అవుతుండడంతో రైతులూ ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేపడుతున్నారు. పత్తి తీత పనులు ప్రారంభం కావడంతో కూలీలకే కాదు ఆటోలు, ట్రాలీ యజమానులకూ గిరాకీ పెరిగింది. కూలీలు తీసిన పత్తిని రైతులు మార్కెట్లకు తరలిస్తున్నారు. ఆరు నెలల పాటు ఆటో, ట్రాలీ యజమానులకు డిమాండ్ ఉంటుంది. సబ్‌యార్డులు ఉన్న దూరాన్ని బట్టి ట్రాలీ యజమానులు చార్జీలు వసూలు చేస్తున్నారు. కూలీలకు ఉపాధి లభిస్తున్నది. గతేడాది కంటే ఈ సారి ధరలు తక్కువగా ఉన్నాయి. సుజాతనగర్, జూలూరుపాడు మార్కెట్లకు భారీగా పత్తి బస్తాలు తరలివస్తున్నాయి. క్రయ విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. మిల్లుల్లో యాజమాన్యాలు పత్తి ఆరబెట్టుకునేందుకు వీలుగా షెడ్లు ఏర్పాటు చేశారు. రైతుల కోసం తాగునీటి వసతి కల్పించారు. మద్దతు ధరకు మించి ట్రేడర్స్ ధరలు పెంచుతుండ డంతో రైతులు సబ్‌మార్కెట్లలో పంటను విక్రయిస్తున్నారు. నాలుగు చోట్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ రైతులు బయట మార్కెట్‌కే మొగ్గు చూపుతున్నారు.రైతులు కూలీలకు కిలోల చొప్పున లెక్కగట్టి కూలి చెల్లిస్తున్నారు. ఒక్కో కూలీ రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నారు. సబ్‌యార్డుల్లో పత్తి లోడింగ్ చేసే కూలీలు రోజుకు రూ.వెయ్యి వరకు కూలి పొందుతున్నారు. ఒక్కో సబ్‌యార్డులో వందలాది మంది పనిచేస్తున్నారు.

మధ్యాహ్న భోజనం వికటించి
50 మంది విద్యార్థులకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యాలు లేకపోవడంతో.. ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం 9 మంది విద్యార్థులను మక్తల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మరో 9 మందిని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఫుడ్‌పాయిజన్‌కు గురైన ఘటనలో 8 మంది విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది.

మాగనూరు ప్రభుత్వ పాఠశాలలో 450 మంది విద్యార్థులు చదువుతున్నారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు విద్యార్థులకు అన్నం, సాంబారుతో పాటు గుడ్డును వడ్డించారు. అయితే నాసి రకం గుడ్లు, నిత్యవసర వస్తువులతో చేసిన వంటలు తినడం వల్లే విద్యార్థులు తీవ్ర వాంతులతో స్పృహ తప్పిపడిపోయారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిం చారు. చాలా రోజులుగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యత లేని భోజనాన్ని వడ్డిస్తున్నా రని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాగ నూరు ప్రభుత్వ దవాఖానాకు వెళ్లి విద్యార్థులను పరామర్శిం చారు. విద్యార్థులకు నాణ్యమైన వైద్య చికిత్సలను అందిం చాలని సూచించారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతున్న వారిని ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని మాగనూరు ఎస్సైను ఎమ్మెల్యే ఆదేశించారు.

రసాయన పరిశ్రమలో ప్రమాదం

ఒకరు మృతి....పలువురికి కార్మికులకు గాయాలు

హైదరాబాద్,నవంబర్ 20, (నమస్తే ఉదయం):

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని అరోరా ఫార్మా కంపెనీలో ఈ ఉదయం రసాయన ప్రమాదం చోటుచేసుకుంది. బాయిలర్ శు భ్రం చేస్తుండగా రియాక్టర్‌లో రసాయన రియాక్షన్ కారణంగా ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో కార్మికుడు అనిల్ (40) మృతి చెందగా, గోపి (23), శ్రీనివాస్ (25), బలరామ్ (30) అనే ముగ్గురు ఇతర కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై యాజమాన్యంపై నిర్లక్ష్యానికి సంబంధించిన ఆరోపణలు వస్తున్నాయి, దీంతో కార్మికులు, కుటుంబ సభ్యులు కంపెనీ ముందు నిరసన ప్రదర్శించారు. ఈ సందర్భంగా, యాజమాన్యం నుండి బాధితుల కుటుంబాలకు ఏవైనా సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తమైంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

శివరాంపల్లిలో షార్ట్ సర్క్యూట్‌తో
వస్త్ర దుకాణం దగ్ధం..

(మొదటి పేజీ తరువాయి)

జరిగిపోయింది.బట్టల షాపులో చెలరేగిన మంటల పొగకు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ దట్టంగా పొగలు అలుముకోవడంతో స్థానికులంతా ఉక్కిరిబిక్కిరి అయ్యారు.ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు కాని ఆస్తి నష్టం 20 లక్షల వరకు జరిగి ఉంటుందని యజమాని తెలిపారు.అగ్ని ప్రమాద స్థలాన్ని అత్తాపూర్ సిఐ వెంకట్రాంరెడ్డి పరిశీలించారు.ఈ అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్ కారణంగానా లేక మరో కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకొని దుకాణ నిర్వాహకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయ కులు పడమటి శ్రీధర్ రెడ్డి, మాడూరి ప్రభాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

కేసీఆర్... అసెంబ్లీకి రా సామి.. ఒక్కసారి రా!

(మొదటి పేజీ తరువాయి)

పార్లమెంట్‌లో ప్రశ్నించారా? జిల్లా అభివృద్ధికి చిల్లి గవ్వ తెచ్చారా? అలా చేసి ఉంటే జిల్లాలో సాగు నీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలేవా? పదేళ్లలో 20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. 100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదు? ప్యాకేజీ 9 ఎందుకు పూర్తి చేయలేదు?

గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రమాదవశాత్తు మరణించిన గల్ఫ్ కార్మికులకు రూ.5లక్షల ప్రమాదబీమా అందిస్తున్నాం. కేసీఆర్ పదేళ్లలో చేయలేని పనులను మేం పది నెలల్లో చేసి చూపించాం. ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదలలేదన్నట్లు. వాళ్లను ఓడించినా వాళ్ల తీరు మమారలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా వచ్చింది..ఇప్పుడు వాళ్ల వేషాలు చూస్తోంటే వాళ్ల మెదడు కూడా పోయినట్టుంది.

పదేళ్లు ఏం వెలగబెట్టారని.. పదినెలల్లో మనల్ని దిగి పొమ్మంటున్నారు? మీ నొప్పికి మా కార్యకర్తలకు మందు ఎక్కడ పెట్టాలో తెలుసు. రుణమాఫీ పై దుష్ప్రచారం చేసున్న మీకు .. ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రా. మా వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెబుతారు. పది నెలల్లో 50వేల ఉద్యోగాలు ఇచ్చాం.. లెక్క కట్టి చూపిస్తా. ఒక్క తల తగ్గినా నేను క్షమాపణ చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా. మీ పదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో, మా పదినెలల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో చర్చకు పెడదాంరా. ఆనాడు వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్ ది. కానీ ఇప్పుడు 66 లక్షల 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ఆయన కట్టిన కాళేశ్వరం కుంగిపోయిన, ఒక్క చుక్క కాళేశ్వరం నీళ్లు లేకుండా 1కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. పదేళ్లలో కేసీఆర్ ప్రాజెక్టుల కోసం 1లక్ష 23 వేల కోట్లు ఖర్చు చేశారు.

ఏ ప్రాజెక్టునైనా పూర్తిచేశారా? ప్రజలకు నీళ్లు ఇచ్చామని చెప్పగలరా? రంగనాయక సాగర్ కోసం సేకరించిన భూముల్లో హరీశ్ రావు ఫామ్ హౌస్ కట్టుకున్నారు. అన్ని లెక్కలు తీస్తాం.. అన్నీ బయటకు తీస్తాం. కొండపోచమ్మ సాగర్ కట్టింది కేసీఆర్ ఫామ్ హౌస్ కు నీళ్లు తీసుకెళ్లేందుకే. బావ కళ్లల్లో ఆనందం చూడటానికి బామ్మర్ది డ్రగ్స్ తీసుకున్నా పట్టుకోవద్దట. పేదలకు ఒక చట్టం నీకో చట్టమా? ముఖ్యమంత్రిగా నా నియోజకవర్గ ప్రజలకు నీళ్లు ఇచ్చేందుకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పూర్తి చేద్దామంటే కాళ్లల్లో కట్టెలు పెడుతున్నరు. పరిశ్రమలు తెస్తే మా ప్రాంతానికి ఉద్యోగాలు వస్తాయని అనుకుంటే భూసేకరణ జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొంత మంది రౌడీ మూకలను తయారు చేసి అధికారులపై దాడి చేశారు. పైగా కేసులు పెట్టారని అంటున్నారు. నీ కొడుకు.. నీ అల్లుడు భాషను మీరు సమర్థిస్తారా కేసీఆర్? తెలంగాణలో పరిశ్రమలు పెట్టోద్దా.. మా పిల్లలకు ఉద్యోగాలు రావొద్దా?

పదేళ్లు పాలించిన మీరు భూసేకరణ చేయలేదా? కొండమ్మ పోచమ్మ సాగర్ లో భూములు గుంజుకున్న చరిత్ర మీది. కొడంగల్ లో భూసేకరణ చేస్తే మీకు కడుపుమంట దేనికి? కొడంగల్ అంటే మీకు ఎందుకు ఇంత కక్ష? అభివృద్ధి జరగాలంటే భూసేకరణ జరగాల్సిందే.

భూములు కోల్పోయి బాధలో ఉన్న వారిని మా ప్రభుత్వం అక్కున చేర్చుకుంటుంది. పరిహారం పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేటీఆర్ ఢిల్లీ కాదు. చంద్రమండలం పోయి పిర్యాదు చేసుకున్నా సరే... చేసిన కుట్రకు నువ్వు ఊచలు లెక్కబెట్టాల్సిందే.

చివరగా కేసీఆర్ కు ఒక్క మాట చెబుతున్నా.. అసెంబ్లీకి రా సామి.. ఒక్కసారి రా!

సిరిసిల్ల జిల్లాపై సిఎం వరాల జల్లు

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

వేములవాడ,నవంబర్20(నమస్తే ఉదయం): రాజన్న సిరిసిల్ల జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరాల జల్లు కురిపించారు. జిల్లాలో పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, భూమి పూజలు చేసారు. ప్రజాపాలన తొలి ఏడాదిలోనే మొత్తం రూ.694.50 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. రూ. 76 కోట్లతో చేపట్టే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి పనులకు ధర్మగుండం వద్ద శంఖుస్థాపన చేసారు. రూ.35.25 కోట్లతో చేపట్టే అన్నదానం సత్రం నిర్మాణ పనులు ప్రారంభించారు. రూ. 45 కోట్లతో చేపట్టే మూలవాగు బ్రిడ్జి నుంచి దేవస్థానం వరకు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసారు. రూ. 166 కోట్లతో చేపట్టే వైద్య కళాశాల, హాస్టల్ బ్లాక్ నిర్మాణ పనులకు సీఎం భూమి పూజ చేసారు.

రూ.50 కోట్లతో నూలు డిపో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రూ. 52 కోట్లతో కొనరావుపేట మండలంలో చేపట్టే హై లెవెల్ బ్రిడ్జి పనులు, రూ. 3 కోట్లతో నిర్మించే డ్రైన్ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేపట్టారు. రూ.235 కోట్లతో 4696 మిడ్ మానేరు రిజర్వాయర్ నిర్వాసితులకు నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల పనులకు భూమి పూజ చేసారు. మేడిపల్లి మండలంలో జూనియర్ కళాశాల రుద్రంగి మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రానికి శంకుస్థాపన చేసారు. సిరిసిల్ల లో రూ. 26 కోట్లతో నిర్మించిన ఎస్పీ కార్యాలయ భవనం, వేములవాడలో రూ. కోటి 45 లక్షలతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ భవనం, రూ. 4 కోట్ల 80 లక్షలతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్ హాస్టల్ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు.. గల్ఫ్ దేశాలలో మరణించిన 17 కుటుంబాలకు 85 లక్షల పరిహారం పంపిణీ

చేసారు. 631 శివశక్తి మహిళా సంఘాలకు రూ.102 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును సీఎం రేవంత్ పంపిణీ చేసారు. ఉదయం వేములవాడ రాజన్న ఆలయానికి చేరుకున్న సీఎం రేవంత్‌కు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆపై శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆపై ముఖ్యమంత్రి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. వేములవాడలో రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈక్రమంలో ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ భూమిపూజ చేశారు. అనంతరం గుడి చెరువులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. రాజన్న ఆలయంలో దర్శనానంతరం సీఎం రేవంత్ ప్రజా విజయోత్సవం సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి రేవంత్ వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్, శ్రీధర్ బాబు, దామోదర రాజానర్సింహా, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలును సీరియస్‌గా తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

లేదు, లేని పక్షంలో సపోర్ట్ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలని ఈ విషయంలో నిర్లక్ష్యం చేయకూడదని తెలిపారు. అన్ని శాఖల్లో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు అవుతున్నది లేనిది ఇకనుంచి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్యవేక్షిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. సబ్ ప్లాన్ చట్టం అమలుపై సెస్ ఇప్పటివరకు సమర్పించిన నివేదికలు అధ్యయనం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుచేసి ప్రత్యేక పథకాల రూపకల్పన చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి నిధుల ఖర్చుపై అన్ని శాఖలు 30 రోజుల్లో నివేదిక ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కోరారు. గిరిజన తండాలకు త్రీ ఫేస్ విద్యుత్ సరఫరా కావాలన్న డిమాండ్ ఉన్న నేపథ్యంలో అధికారులు ఆ మేరకు చర్యలు చేపట్టాలన్నారు. మరో మూడు నెలల్లో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అమలు చేసేందుకు అన్ని శాఖల అధికారులు మంచి పథకాలను సిద్ధం చేసుకుని ఆర్థిక శాఖకు నివేదిక సమర్పించాలన్నారు.

ఇది ఇందిరమ్మ రాజ్యం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం గత కాంగ్రెస్ తి ప్రభుత్వం హయాంలోనే వచ్చింది. ఈ పథకం అమలుపై ప్రజా ప్రభుత్వం స్పష్టంగా ఉంది. గత ప్రభుత్వ చర్యల మూలంగా పదేళ్లపాటు అర్హులైన వారు లబ్ధి పొందలేకపోయారు మీ ద్వారా ఆ వర్గాలకు చేయూతను ఇవ్వాలని కోరారు.

స్పెషల్ సీఎస్ వికాస రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఫైనాన్స్ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్టీ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్సీ వెల్ఫేర్ శ్రీధర్, ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, సిడిఎమ్ఏ కమిషనర్ శ్రీదేవి, ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌ను ఎదుర్కొనే ధైర్యం ఉందా

దమ్ముంటే ఆర్థికస్థితిపై తనతో చర్చ చేయాలి

సిఎం రేవంత్‌కు మాజీ పిసిసి చీఫ్ పొన్నాల సవాల్

హైదరాబాద్,నవంబర్ 20,(నమస్తే ఉదయం):

అసెంబ్లీలో బీఆర్ఎస్ ను ఎదుర్కొనే ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉందా అని మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రశ్నించారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై తనతో చర్చకు రావాలని సీఎం రేవంత్ కు ఈ సందర్భంగా ఆయన సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను తిట్టి పోయడం రేవంత్ రెడ్డికి సంబరమా అని ప్రశ్నించారు. రేవంత్ తీరుపై అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. అయితే వేదిక ఏదైనా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం మారటం లేదని.. చివరకు అసెంబ్లీ సమావేశాల్లో సైతం ఆయన ఇలాగే మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే భూగర్భ జలాలు పెరిగాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆ క్రమంలోనే పంట దిగుబడి సైతం పెరిగిందని పొన్నాల లక్ష్మయ్య అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీద రేవంత్ కు అసలు అవగాహన ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొక్క కాదు.. మహావృక్షం అని అభివర్ణించారు. ఆయన్ని అంతం చేయడం సీఎం రేవంత్ వల్ల అవుతుందా? అని మండిపడ్డారు. రేవంత్ లాంటి వాళ్ళు ఎంతో మంది వస్తారు.. పోతారు. బీఆర్ఎస్ మాత్రం అలానే

ఉంటుందన్నారు. వరంగల్ లో కాళోజీ కళా క్షేత్రం కేసీఆర్ ప్రభుత్వ హయంలోనే నిర్మాణం అయిందన్నారు. ఆ క్రెడిట్ తీసుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డికి సిగ్గుండాలంటూ చరకలం టించారు. అయితే కేసీఆర్ మొక్క కాదు.. కానీ రేవంతే మొక్క అని ఆయన స్పష్టం చేశారు. అలాంటి మొక్కను వేళ్ళతో పీకేసే రోజు త్వరలోనే వస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హై కమాండ్ నియమిస్తే వద్దన్నామా? తీసేస్తే కూడా వద్దనమని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పష్టం చేశారు.

90,56,383 నివాసాలలో
సమగ్ర ఇంటింటి సర్వే పూర్తి

హైదరాబాద్, నవంబర్ 20, (నమస్తే ఉదయం):

ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా,ఉద్యోగ, రాజకీయ, కులగణన రాష్ట్రంలో ముమ్మ రంగా కొనసాగుతుంది. నేటివరకు 90,56,383, నివా సాలలో సర్వే పూర్తి అయింది. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 1, 16, 14, 349 నివాసాలలో కాగానే, ఇందులొ నేటివరకు 90.56,383 లక్షలలో నివాసాలను సర్వే పూర్తించేసి 78 శాతం లక్ష్యం పూర్తిచేశారు. నేటి వరకు రాష్ట్రంలో ములుగు జిల్లా అత్యధికంగా 97.552 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా లక్ష్యంని మించి 98,080 నివాసాలను సర్వేచేసి 100.5 శాతం సాదించి మొదటి స్థానంలో నిలిచింది, జనగాం జిల్లా 99.9 శాతం,పూర్తిచేసి రెండొ స్థానం లో నిలిచింది. నల్లగొండ 97.7 శాతం,తో తృతియ స్థానంలో వుంది. అదేవింధగా కామరెడ్డి 93.3 శాతం, మంచిర్యాల 93.2శాతం, యాదాద్రి భువనగిరి 92.3 శాతం, నిజామబాద్ 91 శాతం రాజన్న సిరిసిల్ల 90.9శాతం జగిత్యాల 90.6 శాతం 9 జిల్లాలో కుడా 90 శాతం పైగా సర్వేపూర్తి అయింది. జి.హెచ్.ఎంసీ పరిధిలో కూడ సర్వే ప్రక్రియ ఊపు అందుకుంది జిహెచ్ ఎంసీ పరిధి లో 25,05,517 నివాసాలు సర్వే చేయల్సి వుండాగా నేటి వరకు 13,91,817 నివాసాలలో సర్వే పూర్తిచేసి 55.6 శాతం సాధించింది. ఈ సర్వేకు ప్రజల నుండి మంచి స్పందన ఉందని అధికారులు వివరించారు. 52, 493 గ్రామీణ, 40,901 అర్బన్ బ్లాకులుగా మొత్తం 92,901 బ్లాకులుగా విభజించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతోంది. ఈ సర్వే సకాలం లో పూర్తి చేసేవిధంగా జిల్లా ఇన్ చార్జ్ అదికారులు కలెక్టర్ లు ఎప్పటిప్పుడు సమిక్షించి తగిన చర్యలు తీసుకుటున్నారు.

రేవంత్ రెడ్డిది తుగ్లక్ పాలన

(మొదటి పేజీ తరువాయి)

అనాలోచితంగా రూపొందించిన ఏపీ పునర్విభజన బిల్లును ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు నష్టం జరగకుండా రూపొందించి ఉండాల్సిందని మాత్రమే ప్రధాని మోదీ మాట్లాడారు తప్పితే.. తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకంగా ఏనాడూ మాట్లాడలేదు. పునర్విభజన చట్టం విషయంలో బిజెపి గురించి ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడటం సరికాదని హెచ్చ రిస్తున్నం. రేవంత్... ఇష్టమొచ్చినట్లు మాట్లాడి ప్రజల్లో అభాసుపాలుకావొద్దు. బీజేపీ మద్దతు లేకుంటే తెలంగాణ ఏర్పడి ఉండేదా? రేవంత్ రెడ్డి పచ్చి అవకాశవాద రాజకీయ నేత. అవకాశవాద రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం రేవంత్ రెడ్డి. ఆయన ఏదో అదృష్టం కొద్ది సీఎం అయ్యారు. కాబట్టి బాధ్యతా యుతంగా మాట్లాడాల'ని మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

బీఆర్ఎస్ పాలనలో కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో లక్షల కోట్ల రూపాయల దోపిడీ జరిగిందని... అధికారంలోకి రాగానే దోపిడీ చేసిన సొమ్మును కక్కించి జైళ్లకు పంపిస్తానని రేవంత్ రెడ్డి చెప్పిండు. ఇప్పటివరకు బీఆర్ఎస్ దోపిడీపై విచారణ ఎందుకు పూర్తిచేయలేదు?

ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? రేవంత్ రెడ్డి.. ఇవన్నింటిపై మాటమార్చి సెటిల్ మెంట్లు చేసుకున్నందుకా.. విజయోత్సవాలు జరుపుకునేది? ఏడాది కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో బాగుపడ్డది కేవలం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వారి ఆస్థాన మంత్రులు మాత్రమే. సీఎం రేవంత్ రెడ్డి అంటేనే 'ట్రిపుల్ ఆర్' ట్యాక్స్.. ఫోర్త్ సిటీ, మూసీ సుందరీకరణ అంటూ వేలకోట్ల అవినీతి చేయడంగా మారింది. విపక్ష ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని చట్టాలకు తూట్లు పొడుస్తున్నందుకా కాంగ్రెస్ విజయోత్సవాలు జరుపుకుంటున్నది? దమ్ముంటే ప్రజల్లోకి వెళ్లి విజయోత్సవాలు జరుపుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఎస్ పీ, బోనస్ ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో రైతన్నలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు.

రైతు డిక్లరేషన్ పేరుతో అనేక హామీలిచ్చి అమలు చేయకుండా రైతులను మోసం చేశారు. రైతు కూలీలకు ఇస్తామన్న రూ. 12 వేలు ఏమయ్యాయి? రైతుల దగ్గరకు వెళ్లి విజయోత్సవ సభ జరుపుకునే దమ్ము, ధైర్యం రేవంత్ రెడ్డికి ఉందా? పోలీసులు లేకుండా సభ నిర్వహించాలి.

2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా, రూ. 4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేశారు. వృద్ధులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ ఇస్తమని చెప్పి, ఇవ్వకుండా మోసం చేశారు. మహాలక్ష్మీ పేరుతో మహిళలకు రూ. 2500 చొప్పున ఇస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకుండా మోసం చేశారు.

రేవంత్ రెడ్డి ఏడాది పాటు తుగ్లక్ పాలన పూర్తి చేసుకున్నదు.

పశు రక్తమార్పిడి సదుపాయం ప్రారంభం

రాజేంద్రనగర్,నవంబరు20 (నమస్తే ఉదయం):

పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ పశు వైద్య కళాశాల వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పశు రక్త మార్పిడి సదుపాయాన్ని విశ్వవిద్యాలయం కులపతి సబ్యాసాచి ఘోష్ బుధవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారి పశు రక్త మార్పిడి సదు పాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సదుపాయం ఏర్పాటులో యాక్సీస్ బ్యాంకు సహకారం అందజేస్తుందన్నారు. ఈ సదుపాయం వల్ల రక్త హీనత కలిగిన పశు వులకు ఉపయోగం అన్నారు. పెంపుడు కుక్కలు, పిల్లుల యాజమానులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర, డీన్ డాక్టర్ రఘునందన్, స్టూడెంట్ వెల్ఫేర్ అధికారి డాక్టర్ చిన్ని ప్రీతమ్. విస్తరణ విభాగం సంచాలకులు డాక్టర్ మహేం దర్. పరీక్షల విభాగం అధికారి డాక్టర్ గోపాల్ రెడ్డి, కంట్రోలర్ ప్రదీప్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ

రోడ్ల తవ్వకాలపై జిహెచ్ఎంసి అధికారులు దృష్టి సారించాలి

ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు

లక్షలాది రూపాయలు వెచ్చించి వేసిన రోడ్లు త్రవ్వటంతో ప్రజలకు ఇబ్బందులు

గ్రీన్ సిటీలో రోడ్ల తవ్వకాలు

రాజేంద్రనగర్, నవంబరు20 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ గ్రీన్ సిటీ కాలనీలో అనుమతి లేకుండ రోడ్లను యదేచ్ఛగా తవ్వుతున్నారు. దీన్ని కాలనీ అసోసియేషన్ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారు. కొత్తగా ఇండ్లు నిర్మిస్తున్న వారు భారీ వాహనాలను తీసుకురావడంతో రోడ్లన్ని పాడైపోయాయని గుర్తు చేస్తున్నారు. మంచిగా ఉన్న రోడ్లను డ్రైనేజీ పైపులైను పనులకు, మంచినీటి పైపు లైన్ పనుల ఏర్పాటు కోసం తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై బుధవారం గ్రీన్ సిటీ కాలనీ ప్రజలు రోడ్డు తవ్వకాలపై రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు.

యూజీసీ చైర్మన్‌ను కలసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్

రాజేంద్రనగర్, నవంబరు20(నమస్తే ఉదయం): న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బుధవారం యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జాతీయ విద్యావిధానం యొక్క ప్రాధాన్యత, అవశ్యకతలపై చర్చించారు.

డిసెంబరు 20వ తేదీన జరుగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలలో పాల్గొనవలసిందిగా ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య విన్నపానికి డాక్టర్ జగదీశ్వర్

యూజీసీ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్‌ను కలసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

సానుకూలంగా స్పందించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో నూతనంగా నిర్మించ తలపెట్టిన బాలికల వసతి గృహ నిర్మాణానికి యూజీసీ తన వంతు సహకారాన్ని అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇరువురు చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. డాక్టర్ జగదీశ్వర్, ప్రొఫెసర్ అల్దాస్ జానయ్యలది నల్గొండ జిల్లాలోని మామిడాల గ్రామం కావడం విశేషం.

డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు సాయిల్ సైన్స్ ప్లాటినం జుబ్లీ స్మారక పురస్కారం

బుద్వేల్, నవంబరు20(నమస్తే ఉదయం): న్యూ డిల్లీలో ఈ నెల 19న జరిగిన గ్లోబల్ సాయిల్స్ కాన్ఫరెన్స్ - 2024లో రాజేంద్ర నగర్లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుతో పాటు నార్మ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ డి.దామోదర్‌రెడ్డిలకు అవార్డులు లభించాయి. సాయిల్ సైన్స్ రంగంలో విశేష కృషి చేసిన డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు ప్రతిష్టాత్మకమైన ప్లాటినం జుబ్లీ స్మారక పురస్కారం లభించగా, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్‌డి.దామోదర్ రెడ్డిని ఇండియన్ సాయిల్ సైన్స్ అసోసియేషన్ ఫెలోగా చేర్చుకున్నారు. వీరిరువురికి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ మంత్రి శివరాజేసింగ్ చౌహాన్ చేతుల మీదుగా సన్మానం చేశారు.

డాక్టర్ సీహెచ్ శ్రీనివాసరావుకు మెమోంటో ప్రదానం చేస్తున్న కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్

హాకీ పోటీల్లో మూడవ బహుమతి సాధించిన ఎస్సీ బాయ్స్ హాస్టల్ విద్యార్థి శంకర్

కొత్తకోట, నవంబర్ 20(నమస్తే ఉదయం): మధునాపురం ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థి జె బెనర్జీ హాకీ పోటీలలో మూడో బహుమతి సాధించారు. డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ స్టేడియం సంగారెడ్డి లో ఈనెల 5వ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరిగిన 68 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ తెలంగాణ అండర్ 17 హాకీ పోటీలలో బి శంకర్ మూడవ బహుమతి

హాకీ పోటీల్లో మూడో బహుమతి సాధించిన శంకర్‌కు సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారి

సాధించారు. హాకీ పోటీల్లో మూడో బహుమతి సాధించిన శంకరును లెక్చరర్లు అభినందించారు. శంకర్‌భవిష్యత్తులో మరిన్ని పోటీలలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నూతన వదూ వరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డిలు

నూతన వధూ వరులను ఆశీర్వదించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్

నూతన వధూ వరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి సోదరులు

హైదరాబాద్ (హస్తినాపురం): హైదరాబాదులోని హస్తినాపురం జి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జగన్మోహన్ రెడ్డి కూతురు వివాహం జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి ,దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి , మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, చిన్ననాటి మిత్ర బృందం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

వివాహ వేడుకల్లో ముచ్చటిస్తున్న సీఎం సోదరులు తిరుపతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్

వివాహ వేడుకల్లో బంధుమిత్రులతో సీఎం సోదరులు

వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం గల ప్రాంతాలు

రాజేంద్రనగర్/శంషాబాద్/నార్సింగి, నవంబర్ 20(నమస్తే ఉదయం): రాజేంద్రనగర్, నార్సింగి, షాపూర్ విద్యుత్ సెక్షన్ లలో వివిధ మరమత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయా శిక్షణల అసిస్టెంట్ ఇంజనీర్లు తెలిపారు.

రాజేంద్రనగర్ లో...

రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఉప్పరపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో చెట్ల కొమ్మలను తొలగించడం, నిర్వహణ పనులను చేపట్టడం కోసం గురువారం ఉప్పర్ పల్లి ఇండోర్ స్టేడియం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఓటు వ్యూ కాలనీ, అశోక్ విహార్ కాలనీ, జన చైతన్య కాలనీ ప్రాంతాలు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పరమారెడ్డి హిల్స్, సహారా హెూమ్స్, ఫోర్ట్ వ్యూ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు.

షాపూర్‌లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని శంకరాపురం విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, శంకరాపురం అగ్రికల్చర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తొండుపల్లి, సుభాషన గ్రీన్, ఇందిరమ్మ కాలనీ, భగీరథ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

నార్సింగి సెక్షన్‌లో...

నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇబ్రహీం భాగ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల మిలిటరీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు రాందేవ్ గూడ, వన్ మోర్ నగర్ కాలనీ, నెక్నాపూర్ విలేజ్, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఇవివి కాలనీ, పైనీర్ ఎస్టేట్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ వి మణికంఠ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు

తెలంగాణలో టిడిపికి బలమైన నాయకత్వం ఉంది

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిటిబ్యూరో సభ్యులు బక్కని నరసింహులు,టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ భూపాల్ రెడ్డి

రాజేంద్రనగర్,నవంబర్20(నమస్తే ఉదయం): తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకువస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిటిబ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, టీటీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు సామ భూపాల్ రెడ్డిలు అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పరపల్లి సామ భూపాల్ రెడ్డి గార్డెన్స్ లో బుధవారం టీడీపీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ కె.వెంకటేశ్ గౌడ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అందుకు ముందుగా పార్టీ నాయకులు టీడీపీ జెండాను ఎగురవేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం పార్టీ నరసింహారావు, బక్కని నరసింహులు ,శ్రీశ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నర్సారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పార్టీ బలంగా ఉందన్నారు. రాష్ట్రంలో టీడీపీకి నాయకులు లేకపోయినప్పటికీ క్షేత్రస్థాయిలో కేడర్ అలాగే ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతో పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికి తెలంగాణలో అంతటా కనిపిస్తున్నాయని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సభ్యత్వ నమోదులో టాప్ ప్లేస్‌లో ఉండేందుకు నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని సామ భూపాల్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో మహేశ్వరం పార్లమెంటు కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు రాఘవులు,ఎన్ వెంకటేశ్,అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో పాల్గొన్న కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి

కొత్తకోట, నవంబర్ 20(నమస్తే ఉదయం): కొత్తకోట మండలం సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.ఆత్మకూరు మండలం కత్తేపల్లి గ్రామంలో ధ్వజస్తంభం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం లో పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ రావుల జితేందర్ రెడ్డి , సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి,సాయన్న గౌడ్‌లు కొత్తకోట బిపిఆర్ గార్డెన్‌లో మాజీ మార్కెట్ డైరెక్టర్ అస్కని శ్రీనివాసులు కుమారుడు వివా హంలో పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గొబ్బూరి పవన్ వివాహం అనంతరం వారినివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రామ కృష్ణాపురం గ్రామంలో ఎండి హబీబ్ కుమారుడు ఎండి హలీం వివాహం అనంతరం వారినివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభకార్యాలలో పాల్గొన్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి



శ్రీలంకలో మమ్ముట్టి మోహన్‌లాల్

మలయాళ సినిమా చరిత్రను తిరగరాయడానికి సిద్ధంగా ఉన్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సూపర్ స్టార్ మోహన్ లాల్ జ్యోతి ప్రజ్వలనతో అధికారికంగా ప్రారంభమైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ మల్టీస్టారర్ చిత్రం రెండు దశాబ్దాల తర్వాత మమ్ముట్టి, మోహన్‌లాల్‌లను స్క్రీన్స్ పైకి తీసుకువచ్చింది. ఈ లెజెండ్స్‌తో పాటు ప్రముఖ స్టార్స్ ఫహద్ ఫాసిల్, కుంచాకో బోబన్, నయనతార తదితరులు ఉన్నారు, ఇది పాన్ ఇండియా మోస్ట్ ఎవైటెడ్ ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. మోహన్ లాల్ అంతకుముందే శ్రీలంక చేరుకున్నారు. ఇటీవల మమ్ముట్టి, కుంచాకో బోబన్ చేరడంతో, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం దాని నిర్మాణాన్ని ప్రారంభించింది. వేడుకలను సహ నిర్మాతలు సుభాష్ జార్జ్ మాన్యువల్ స్విచ్ ఆన్ చేయగా, సి.ఆర్.సలీం తొలి క్లాప్ ఇచ్చారు. మోహన్‌లాల్‌తో పాటు, రాజేష్ కృష్ణ, సలీం షార్జా, అనురా మథాయ్, తేజస్ థంపి దీప ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు.

'జీబ్రా'లో థ్రిల్, ఫన్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు: హీరో సత్యదేవ్

టాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిషినాటో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ హ్యూజ్ క్రియేట్ చేశాయి. జీబ్రా నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది.

ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో సత్య దేవ్ మాట్లాడుతూ.. జీబ్రా వెరీ యూనిక్ ఎంటర్ టైనర్. ఇందులో బ్యాంకర్ రోల్ ప్లే చేస్తున్నాను. నా గత సినిమాలకి భిన్నంగా వుండే పాత్ర. ఓ కామన్ మ్యాన్ గ్యాంగ్ స్టర్ వరల్డ్ లో పడే హార్డిల్స్ ని చాలా ఫన్ ఫుల్ గా డీల్ చేయడం జరిగింది. ఇందులో థ్రిల్లర్, ఫన్ ని చాలా ఎంజాయ్ చేస్తారు. థ్రిల్, కామెడీ అద్భుతంగా బ్లెండ్ అయ్యింది. సిట్యువేషల్ కామెడీ అద్భుతంగా వర్క్ అవుట్ అయ్యింది. మా ప్రీరిలీజ్ ఈవెంట్‌కి అన్నయ్య చిరంజీవి గారు రావడంతో సినిమా మరో స్థాయికి వెళ్ళింది. ఇది నాకు చాలా గొప్ప ఫీలింగ్. దాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినియాని తెలుగు తమిళ్ కన్నడ హిందీలో ఏకకాలంలో రిలీజ్ చేస్తున్నాం. నా కెరీర్ లో బిగ్గెస్ట్ ఫిల్మ్. ఇందులో కొత్త సత్యదేవ్ ని చూస్తారు. ఇకపై ఇంకా బిగ్ కాన్వాస్ లో సినిమాలు చేయడానికి ప్రయత్నిస్తాను. జీబ్రా సినిమాకి కథ కోసం రావాలి. ఈశ్వర్ రాసిన కథ ఆడియన్స్ అద్భుతంగా అలరిస్తుంది. సినిమాని ఇంత గ్రాండ్ గా నిర్మించిన నిర్మాతలకు ఋణపడి వుంటాను. వారి విజన్ ని వందశాతం ఎచీవ్ చేశారు. డైరెక్టర్ ఈశ్వర్ కార్తిక్ గొప్ప దర్శకుడు అవుతాడు. ఇందులో సందేహం లేదు. టెర్రిఫిక్ గా సినిమా తీశాడు. సినిమా కోసం ఓ బ్యాంక్ సెట్ వేశాం. అందులో ప్రతిది డిటెయిలింగ్‌గా వుంటుంది. జీబ్రాపై మాకు పూర్తి నమ్మకం వుంది. నవంబర్ 22న జీబ్రా సినిమాకి రండి. తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

రామ్ పోతినేనితో భాగ్యశ్రీ బోర్సే

'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత మహేష్ బాబు. పి దర్శకత్వంలో రామ్‌పోతినేని నటిస్తున్నారు. ఈ చిత్రానికి నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మాతలు. గురువారం పూజా కార్యక్రమాలతో సినిమా ప్రారంభం కానుంది. హీరోగా రామ్ 22వ సినిమా ఇది. హీరోయిన్‌గా యంగ్ అండ్ హ్యాపెనింగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే ఎంపిక అయ్యింది. 'మిస్టర్ బచ్చన్'తో టాలీవుడ్ ఇండస్ట్రీకి ఇంట్రడ్యూస్ అయ్యింది. మొదటి సినిమాతో గ్లామర్, యాక్టింగ్ చేయగల నటిగా పేరు తెచ్చుకుంది. రామ్, భాగ్యశ్రీ జంటగా రూపొందుతున్న మొదటి చిత్రమిది. వాళ్ళిద్దరి పెయిర్, సీన్స్ సినిమా హైలైట్స్‌లో ఒకటి అవుతాయని యూనిట్ అంటోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'లో దర్శకుడు మహేష్ బాబు. పి సున్నితమైన వినోదంతో పాటు చక్కటి సందేశం ఇచ్చారు. భావోద్వేగాలను హృద్యంగా ఆవిష్కరించారు. ఈ సినిమానూ యూత్, ఫ్యామిలీ, ఆడియన్స్ అందరూ మెచ్చే కథతో తెరకెక్కించనున్నారు. నవంబర్ 21న పూజ జరిగిన తర్వాత ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాల వెల్లడించనున్నారు.

మహేష్ బాబు వాయిస్‌తో అదరగొట్టిన 'ముఫాసా' ట్రైలర్

బారీ జెంకిన్స్ డైరెక్ట్ చేస్తున్న మోస్ట్ ఎవైటెడ్ విజువల్ వండర్ ముఫాసా: ది లయన్ కింగ్ డిసెంబర్ 20, 2024న భారతదేశంలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల కానుంది. అల్టిమేట్ జింగిల్ కింగ్ 'ముఫాసా: ది లయన్ కింగ్' లెగసిని గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడానికి సమయం ఆసన్నమైంది. 2019లో లైవ్-యాక్షన్ ది లయన్ కింగ్ బ్లాక్ బస్టర్ విజయాన్ని కొనసాగిస్తూ, విజువల్‌గా అద్భుతమైన లైవ్ యాక్షన్ ముఫాసా: ది లయన్ కింగ్ 20 డిసెంబర్ 2024న విడుదలకు సిద్ధంగా ఉంది. 'ముఫాసా'కి సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఇస్తున్నారు. తెలుగు ఫైనల్ ట్రైలర్ రిలీజ్ చేశారు. సూపర్ స్టార్ మహేష్ బాబు వాయిస్ ఓవర్ తో ట్రైలర్ అదిరిపోయింది. విజువల్ వండర్ అనిపించిన ఈ ట్రైలర్‌లో మహేష్ బాబు వాయిస్ బిగ్గెస్ట్ సెలబ్రేషన్‌గా నిలిచింది.

అశోక్ గల్లా 'దేవకీ నందన వాసుదేవ' 100% విజయం సాధిస్తుంది

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. మానస వారణాసి హీరోయిన్ గా నటిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 22 ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా జయదేవ్ గురించి ఒక మాట చెప్పాలి. ఆయనకి సినిమా గురించి తెలియదు అని చెప్పారు. నిజంగా ఆయనకి సినిమా గురించి తెలియదు కానీ వేల కుటుంబాలకి అన్నం పెట్టడం తెలుసు. ఆంధ్రప్రదేశ్ గురించి పార్లమెంట్ లో గొంతు వినిపించడం తెలుసు. అనుభవిస్తున్న కొన్ని ఫలితాల్లో ప్రధాన పాత్ర జయదేవ్ దే. సొసైటీకి ఆయనకి తెలిసిందే కావాలి. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒక ఐదేళ్ళు ఏకాగ్రత తో పని చేస్తే దేశం మొత్తం గర్వించదగ్గ ఇండస్ట్రీ లిస్ట్ అవ్వగల స్థాయిలో వున్న అశోక్, ఎంత కష్టపడ్డా మెప్పించడం చాలా కష్టమైనటువంటి సినీ ఫీల్డ్ ని ఎన్నుకొని మీ ముందుకు వచ్చి ఆదరించమని అడుగుతున్నారు. నిజంగా ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా తనని ఆశీర్వదించాలి. ఇండస్ట్రీలో నిజాయితీగా పనిచేస్తే ఎవరికైనా స్థానం ఉంటుంది. నిజాయితీగా పనిచేస్తే ఈ పరిశ్రమ ఎవరికి అన్యాయం చేయదు. నిజాయితీగా పని చేస్తున్న అశోక్ గ్యారెంటీగా నిలబడతాడు. తప్పకుండా ఈ సినిమా పరిశ్రమ తనని నిలబడుతుంది. డైరెక్టర్ అర్జున్ జంధ్యాల కి అశోక్ కి సింక్ చాలా బాగుంది. మొదటి సినిమా మనల్ని పరిచయం చేస్తుంది. రెండో సినిమా నువ్వేంటో చెబుతుంది. ఈ సినిమా ఈ ఇద్దరికీ అగ్నిపరీక్షే. ఈ అగ్ని పరీక్షని ఎదుర్కొని గ్యారెంటీగా నిలబడతారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. చాలా మంచి సినిమా తీశారు. ఐదు నిమిషాలు సినిమా చూపిస్తే అందరూ క్లాప్స్ కొట్టారు. ఎందుకంటే దాని అవుట్ పుట్ అలా ఉంది. మ్యూజిక్ విజువల్స్ ఆర్టిస్టుల పెర్ఫార్మన్స్ ఈ సినిమా చూడాలని ఆసక్తిని రేకెత్తించాయి. నేను కూడా అశోక్ ఇంట్రడక్షన్ చూడాలని ఎదురు చూశాను. ఈ కాన్ఫిడెన్స్ తో వాళ్లు ముందుగానే ఐదు నిమిషాల పాటు ఈ సినిమా చూపించడం అనేది అభినందించదగ్గ విషయం. తప్పకుండా థియేటర్స్ కి వెళ్లి చూడాలని మంచి ఫీల్ వచ్చింది. థియేటర్ ఇదే ఫీల్ ఉండాలి. సినిమా మంచి హిట్ కావాలి. ఇలాంటి దర్శకులు హీరోలు బ్రహ్మాండంగా నిలబడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మనం చేసిన కథ మరొకరికి ఇవ్వాలంటే మంచి మనసు ఉండాలి.

Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733